www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 08, అక్టోబర్ 2024 పేజీలు: 04



## పాలకుర్తిలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రారంభం

### ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రాజారామ్మోహన్ రెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-అక్టోబర్ 07: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయలో వేద పండితులు ఆధ్వర్యంలో శాస్రోతత్వమైన మంత్ర ఉత్సరణల మధ్య పూజలు చేసి క్యాంప్ కార్యాలయం పునః ప్రారంభోత్సవం చేసి, పలు అభివృద్ధి పనుల ఫైల్ ల పై సంతకాలు చేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజవర్గంలో ఏ సమస్య నేరుగా తమ వద్దకు తీసుకురావాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, అందరి సమస్యలు పరిష్కరించి నియోజక వర్గ అభివృద్ధికీ కృషి మిగతా 2లో..





## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వివరాలు 02లో..

## జర్నలిస్టుకు ఎమ్మెల్యే పరామర్శ

### రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆంధ్రజ్యోతి రిపోర్టర్



- ఇంటికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి
- అండగా ఉంటా.. అధైర్య పడొద్దంటూ భరోసా..

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్టును ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో బైక్ పైనుంచి కింద పడి గాయపడిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గంధం దినేష్ కాలుకు శస్త్ర చికిత్స మిగతా 2లో..



# ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన గత పాలకులు



- తెలంగాణ రాష్ట్ర ధనాన్ని దోచి టిఆర్ఎస్ పార్టీ పండుగ 15కోట్లు వేసుకున్నరు
- నల్లమల్లను టూరిజం హబ్‌గా మార్చేందుకు నా వంతు సహకారం
- రాష్ట్ర అభివృద్ధికి ప్రతిపక్ష నాయకులు సలహాలు ఇస్తే స్వీకరిస్తాం
- ప్రజలలోకి వెళ్లి తప్పుడు ప్రచారం చేస్తే దానికి తగిన పరిహారం చెల్లించక తప్పదు
- నాయకుడిగా ఎదగాలంటే కార్యకర్తగా పనిచేయాలి
- గెలుపు ఓటముల అనేది కార్యకర్తల చేతుల్లోనే
- రాష్ట్రం ఆర్థికంగా కొట్టుమిట్టాడిన సంక్షేమ పథకాల అమలు
- ఉమామహేశ్వర పాలకమండలి సభలో మంత్రి కొండా సురేఖ





**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ అక్టోబర్ 07:**

అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమల్ల అడవి ప్రాంతంలో రంగాపూర్ గ్రామంలో కుడి వైపు గట్టున వెలసిన ఉమామహేశ్వర స్వామివారి దేవస్థానంలోని ధర్మకర్త పాలకమండలి చైర్మన్ మరియు దేవస్థాన డైరెక్టర్ల ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మరియు అటవీ శాఖ మత్యులు కొండ సురేఖ ఈ సందర్భంగా పాలకమండలి చైర్మన్ బీరం మాధవరెడ్డితో పాటు 16మంది డైరెక్టర్లను ముందుగా దేవాదాయ శాఖ జిల్లా కమిష నర్, ఉమామ హేశ్వర ఆలయ అధికారులు ప్రమాణ స్వీకారము చేయించడం జరిగినది. తదానంతరం దేవదాయ ధర్మ ధర్మకర్త పాలకమండలి చైర్మన్గా బిరం మాధవరెడ్డిని 16మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నుకోవడం జరిగినది. సందర్భంగా మంత్రివర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ గత పాలకులు గడిచిన పదేళ్లలో గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తే పాడుచేసిన అప్పుల దిబ్బగా వదిలేసినారు కానీ తెలంగాణను బాగు చేసే పనిలో సీఎం రేవంత్ రెడ్డి రోజుకు 18గంటలు శ్రమిస్తున్నాడని అన్నారు గత పాలకులు ఈ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారని ఆదయ వనరుగా ఉన్న రాష్ట్రం అప్పుల ఉబిలోకి నెట్టింది వారి పాపమే అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని కాలేశ్వరం ప్రాజెక్టు ఈ ప్రాజెక్టు ఆ ప్రాజెక్టు అంటూ అయిపోగొట్టి కమిషన్ కమిషన్ల రూపంలో 1500 కోట్ల రూపాయలను టిఆర్ఎస్ పార్టీ ఫండ్ గా వెనకేసుకున్నారన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ అధికారంలో లేనప్పుడు ఏ విధంగా పనిచేసినో దానికి రెట్టింపు ఉత్సాహముతో ఇప్పుడు చేసి ప్రభుత్వము అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అప్పుడే ప్రజల్లో మనపై విశ్వాసం పెరుగుతుందన్నారు పదవులనేటివి అందరికీ రావని వచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఏ నాయకుడు కూడా అధికారం రాగానే ప్రజలను విస్మరించరాదన్నారు.

బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర అభివృద్ధి కీ మీ వంతు మంచి సలహా ఇవ్వాలి.. ప్రజను తప్పుదోవ పెట్టరాదని కెటి ఆర్, హరీష్ రావులను ఉద్దేశించి మండిపడ్డారు. కావాలని అధికార పార్టీ పై బురద చల్లే పనిలో ఉన్నారని విమర్శలు చేశారు. అదేవిధంగా ఈ ప్రమాణ స్వీకారానికి అధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమల్ల అడవి ప్రాంతము మొత్తము 6లక్షల ఎకరాల్లో విస్తరించి ఉందని అందులో 5లక్షల ఎకరాలు అచ్చంపేట నియోజకవర్గలోనే ఉందని అదేవిధంగా 16చోట్ల టూరిజం స్పాట్లు ఉన్నాయని మరియు మా ప్రాంతంలో చాలా చోట్ల శివాలయాలు అనేక రకాల టూరిజం హబ్బులు ఉన్నాయని కావున ప్రత్యేక దృష్టి ఉంచి నల్లమల్ల ప్రాంతాన్ని నల్లమల్ల టూరిజం హబ్ గా చేయాలని మంత్రి గారిని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఎమ్మెల్సీ కుచ్ కుల దామోదర్ రెడ్డి అమరాబాద్ మాజీ జెడ్పిటిసి నాగర్ కర్నూల్ ఫ్లోర్ లీడర్ డాక్టర్ చిక్కుడు అనురాధ అదేవిధంగా మద్దిమడుగు ఆంజనేయ దేవస్థాన కమిటీ చైర్మన్ రాములు నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ గిరిజన సేవా సంఘం తాలూకా అధ్యక్షులు లచ్చు నాయక్ ప్రధాన కార్యదర్శి దగన నాయక్ జడ్పిటిసిలు కేవీయన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,మంత్రియా నాయక్ ఎంపీపీ శ్రీనివాసులు అరుణా నరసింహారెడ్డి, శాంత బాయ్, అచ్చంపేట ఆర్డిఓ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న లింగాల ఎస్సై జగన్మోహన్ సార్

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్ భరత్ అక్టోబర్07:**

ఈరోజు సాయంత్రం ఐదు గంటల సమయంలో అచ్చంపేట నుంచి వస్తుండగా మార్గ మధ్యలో రామోజీ పల్లి గేట్ సమీపంలో అదుపుతప్పి గుర్తు తెలియని ఒక వ్యక్తి బైక్ పైనుంచి కింద పడి రక్తపు మడుగులో ఉండడం చూసి తక్షణమే స్పందించి 108 అంబులెన్స్ కి కాల్ చేసి పిలిపించి తాను మరియు హెూంగార్డు హుస్సేన్ స్వయంగా అంబులెన్స్ లో ఎక్కించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వ్యక్తిని అచ్చంపేటకు తరలించారులింగాల ఎస్సై జగన్మోహన్ దేవుడు అని చెప్పుకోవాలి రెండు మూడు రోజుల క్రితం శాంతిభద్రతల పరిరక్షణలో ఉత్తమ సేవలకు ఎస్ఐ జగన్మోహన్ బంగారు పతకాలు అందుకొని నేడు అదుపుతప్పి కింద పడ్డ గుర్తుతెలియని ఒక వ్యక్తిని రక్తపు మడుగులో చూసి చలించిపోయి 108 వైద్య సేవలు అందించే అంబులెన్స్ కి ఫోన్ చేసి మెరుగైన వైద్య సేవల కోసం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాజంలో పోలీసులు పాత్ర చాలా ముఖ్యమైనది ఒక వైపు తన కుటుంబాన్ని చూసుకుంటూ,ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు, పోలీస్ కమిషనర్ స్థాపించిన టాస్క్ ఫోర్స్ కు చెందిన సిబ్బంది అక్రమాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. అంతేకాక వారి మానవత్వం కూడా చాటుకుంటున్నారు.











## పాలకుర్తిలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి..)

చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు

**పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:**

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకం కింద రాయితీ సిలిండర్ల ధ్రువపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించిందని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ వెల్టూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు బాలచంద్రయ్య పాల్గొన్నారు.

## జర్నలిస్టుకు ఎమ్మెల్యే పరామర్శ

(మొదటిపేజీ తరువాయి..)

చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి సోమవారం గంధం దినేష్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలను పాటిస్తూ త్వరగా కోలుకోవాలని, అతి త్వరలో ప్రజాక్షేత్రంలోకి వచ్చి పత్రికా రంగం తరఫున సమాజ సేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. జరిగిన సంఘటనపై చింతిస్తున్నానని, ఎలాంటి అధైర్యానికి లోను కావద్దని, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, సమన్వయకర్త లక్కాకుల సతీష్, నాయకులు ఎల్ఐసి కృష్ణ, చుక్క రాజు,ధర్మేంద్ర తదితరులు ఉన్నారు.



## చుక్కల ఉదయ్ చందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మంత్రి సీతక్క

**మహబూబాద్, ఫోకస్ న్యూస్-అక్టోబర్ 07:**

టీపీసీసీ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈరోజు గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చుక్కల ఉదయ్ చందర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియతీసిన మంత్రి వర్యులు సీతక్క ఈ సందర్భంగా మాట్లాడు తూ.. నాకు అత్యంత ఆప్తులు సోదరసమానులు గత 20 సంవత్సరాల నుండీ నేను మహబూబా బాద్ ఎప్పుడూ వచ్చిన అన్ని కార్యక్రమమలో సహాయ సహకారాలు అందించినా చుక్కల ఉదయ్ అన్న చనిపోవడం నేను జీర్ణించుకోలేక పోతున్న , వారి కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుంది అని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో%మీూ% డా,, భూక్యా మురళి నాయక్ మహబూబాబాద్ అర్బన్ కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు ఘణపురపు అంజయ్య కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డితో పాటు కాంగ్రేస్ సీనియర్ నాయకులు యువజన నాయకులు, కాంగ్రేస్ పార్టి అనుబంధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నాటు సారా అమ్మితే చర్యలు తప్పవు..

◆ ఎక్సైజ్ సీఐ సంతోష్ రెడ్డి

**పాలకుర్తి, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-అక్టోబర్ 07:**

పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామ పరది,హట్య తండ గ్రామ పంచాయతీ లచ్య తండాకు చెందిన, లకావతు రాక్రూ తండ్రి పేరు రాములు, నాటు సారా,అమ్ముతూ పట్టు పడ్డాడని సీఐ సంతోష్ రెడ్డి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం,ఒకటో తారీఖున ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అనుమానించి వెంబడించగా బైక్ ను వదిలి పారిపోయాడు వదిలి వెళ్లిన బైక్ పై నాలుగు లీటర్ల నాటు సారాను గుర్తించి బండిని సీజ్ చేసి నిందితుని కొరకు గాలించగా ఐదో తారీకు ఉదయం పట్టుపడ్డాడు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసి కేసు బుక్ చేయడం జరిగింది. నాటు సారా అమ్మితే కఠిన చర్యలు. తప్పవన్నారు. ఎక్సైజ్ సిఐ సంతోష్ రెడ్డి

# ప్రపంచ శాంతి కాపాడాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం, మండల కార్యదర్శి జి.కృష్ణ

**ఫోకస్ న్యూస్, (బాలానగర్/కంటోన్మెంట్)-అక్టోబర్ 07:**



వామపక్ష పార్టీల పిలుపు మేరకు యుద్ధోన్మా దానికి వ్యతిరేకంగా బాలానగర్ లో వై జంక్షన్ వద్ద నిర్వహించిన ప్రపంచ శాంతిని కాపాడాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం, సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ, సీపీఎం సీనియర్ నాయకులు బి.ఎన్ సుదర్శన్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ నిరసన కార్యక్రమం లో అధ్యక్షతగా ఐలాపురం రాజశేఖర్ వహించారు. ఈ సభలో సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాదం, ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధవాతావారణాన్ని సృష్టించి తన ఆయుధాల ను యధేచ్ఛగా అమ్ముకోవటం కోసం అమాయకపు ప్రజల ప్రాణాలను బలితీసుకోవటం క్షమించరాని నేరం అని తెలిపారు. అలాగే పాలస్తీనా, ఇజ్రాయిల్‌ల మధ్య జరుగుతున్న చెదురు, మొదురు సంఘటలను ఉపయో గించుకొని ఆ రెండు దేశాల మధ్య శాంతి నెలకొనెటట్లు ప్రయత్నాలు చేయాల్సిన అమెరికా ఇజ్రాయిల్‌కు ఆయు ధాలు సరఫరా చేస్తూ యుద్దాన్ని ప్రపంచ యుద్ధంగా మార్చే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే గల్ఫ్ దేశాలను యుద్ధం ద్వారా అనిచివేసి ఆయిల్‌పై పెత్తనం చెలాయించటం కోసం అమెరికా చేస్తున్న ప్రయత్నాలను ప్రపంచ వ్యాపితంగా ప్రజలు ఖండిరచాలని, శాంతిని కాపాడాలని, అమెరికా యుద్ధోన్మాదాన్ని పూర్తి స్థాయిలో మోడీ ప్రభుత్వం మద్దతు తెల్పడాన్ని ఖండిరచారు. వెంటనే యుద్దాన్ని ఆపి ప్రపంచ శాంతిని కాపాడాలని, దీని కోసం ప్రపంచ దేశాలన్నీ ప్రయత్నించాలని కోరారు. యుద్దాల వల్ల ప్రపంచశాంతి కరువవుతందని, ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని, డీజల్, పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, వాటిని తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, సామాన్య ప్రజానీకం జీవితాలను కాపాడాలని తెలిపారు. మన దేశ ప్రధానమంత్రి పాలస్తీనా కు మద్దతు గా నిలబడలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం. శంకర్, చెన్నకేశవులు, ధర్మారావు, కృష్ణ నాయక్,పి. శంకర్, చంద్రశేఖర్, సీపీఐ నాయకులు మనోజ్ చారి, చంద్రమ్మ, లక్ష్మీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





# అమ్మవారిని పూజిస్తే ప్రశాంతత ఉంటుంది

◆ దసరా శరన్నవరాత్రి మహోత్సవ వేడుకల సందర్భంగా వివిధ మండపాలను సందర్శించిన ముద్దం నరసింహ యాదవ్

**ఫోకస్ న్యూస్, (ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్)-అక్టోబర్ 07:**

దసరా శరన్నవరాత్రి మహోత్సవనీ పురస్కరించు కొని, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపలను, స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మవా రు ఒక్కొక్క రోజు, ఒక్కొక్క అవతారముగా ప్రజలకు దర్శనం ఇస్తారని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ అమ్మవారిని పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని తెలిపారు. మండపం నిర్వాహకులు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో పాటు పార్టీ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మన్నే ఉదయ్ యాదవ్, మేకల హరినాథ్, చందు యాదవ్, బుర్రి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.





## అమ్మవారు లలిత త్రిపుర సుందరి అలంకరణంలో భక్తులకు దర్శనం

◆ ప్రత్యేక పూజలు నిర్వహించిన సోషల్ వర్కర్ రామారావు

**ఫోకస్ న్యూస్, (సికింద్రాబాద్ కంటోన్మెంట్)-అక్టోబర్ 07:**

శ్రీదేవి చిన్న పోచమ్మ దేవాలయం లో శరన్నవరాత్రి సందర్భంగా అమ్మవారు లలిత త్రిపుర సుందరి అలంకరణంలో భక్తులకు దర్శనం ఈచారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోయిన్ పల్లి సోషల్ వర్కర్ రామ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ రావు, చోటు బబ్లూ, విజయ్ కుమార్, సందీప్, హనుమంత్ రావు, సాయి, మహేందర్, రాహుల్, సత్యమ్మ, సువర్ణ, భవానీ, కవిత, లక్ష్మి బైయ్, బస్తి ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రావణ వద ఏర్పాట్లు పరిశీలన

**తొ(రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 7:** దసరా ఉత్సవాల్లో భాగంగా ఓట్స్ ఆధ్వర్యంలో తొ(రూరు డివిజన్ కేంద్రంలోని యతి రాజారావు పార్కులో నిర్వహించే రవణ వద ఏర్పాట్లను సోమవారం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు దసరా పర్వదిన సందర్భంగా చెడుపై మంచి విజయం సాధించే సాంకేతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల సహకారంతో రావణ వద కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వ య కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మామిడాల తిరుపతిరెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి,నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నర్కుటి గజానంద్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్ గౌడ్, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,తూనం శ్రవణ్ కుమార్, హనుమాండ్ల నరేందర్ రెడ్డి,కిషన్ యాదవ్, దొంగరి శంకర్, ధర్మారపు మహేందర్, కృపాకర్ రాజు,బచ్చలి లక్ష్మణ్, మహబూబ్‌రెడ్డి, వెంకన్న యాదవ్,బిజ్జల అనిల్, సురేందర్, ముద్దసాని సురేష్, అరవింద్ పాల్గొన్నారు.



## అక్టోబర్ 9 కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 07:** ఈ నెల 9న హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేసే నియామక పత్రాల కార్యక్రమానికి వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈనెల 9వ తేదీన ఎల్.బి స్టేడియంలో జరిగే నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుల నియామక పత్రాలను అందజేసే కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డి.ఎస్సీ. నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన 376 మంది నూతన ఉపాధ్యాయులకు ఈనెల 9న నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని అందుకు అభ్యర్థులు ఒకరోజు ముందస్తుగా జిల్లా హెడ్ క్వార్టర్ కి వచ్చే విధంగా చూడాలని, వారికి అవసరమైన వసతి ఏర్పాట్లను చేయాలని, అభ్యర్థులను హైదరాబాదు ఎల్.బి స్టేడియంకు చేరవేయడానికి 8 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు అల్పాహారం, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రతి బస్సులో ఒక పోలీస్,రెవెన్యు, మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణకై లైజన్ అధికారులను నియమించాలన్నారు. జిల్లా నుండి బయలుదేరిన బస్సుల యొక్క ట్రాకింగ్ ప్రక్రియ మొత్తాన్ని చూసుకోవాల్సిందిగా ఈ.డీస్ట్రిక్ మేనేజర్ కు సూచించారు. ఈ సమీక్షలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్.పి.సీ.ఈ.ఓ నర్మద,డి.పి.ఓ హరిప్రసాద్,ట్రైబల్ వేల్ఫేర్ అధికారి సైదా, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, జిల్లా విద్యాధికారి రాజేశ్వరరావు, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఈ.డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకోవాలి

- నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలి
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈదురు సత్యనారాయణ



**తొ(రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 07:** పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి కొద్ది రోజుల క్రితం తొ(రూరు లోని ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొని ప్రమాదవ శాత్తు గాయపడగా హైదరాబాదులోని ప్రముఖ కార్పొరేటర్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందుతుండగా విషయం తెలిసిన పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదురు సత్యనారాయణ ఝాన్సీ మేడంని పరామర్శించడం జరిగింది.ఝాన్సీ మేడం త్వరగా కోలుకొని నియోజకవర్గ అభివృద్ధి పనులలో పాటిస్పేట్ కావాలని త్వరగా ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తూ వారి సేవలు పేదలకు నిత్యం ఉపయోగపడేలా ఆకాంక్షిస్తూ పరామర్శించడం జరిగింది

## దుర్గా శరణవరాత్రులలో జై భవాని యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవాలు



**ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్)-అక్టోబర్ 07:** దుర్గా శరణవరాత్రులలో భాగంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద జై భవాని యూత్ వారి ఆధ్వర్యం లో జరుపబడు అమ్మవారి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు అన్నదాన కార్యక్రమని శ్రీకేతకి సంగమేశ్వర ఆటో ఫైనాన్స్ సౌజన్యంతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్పర్సన్ అపర్ణ శివరాజ్పాటిల్, వైస్ ఛైర్పర్సన్ చింత గోపాల్ , బిఆర్ఎస్ యువ నాయకులు చింత సాయి కాన్సిలర్స్ సత్తాని శ్రీశైలం, విద్యాసాగర్ రెడ్డి,ఆటో ఫైనాన్స్ భాగస్తులు సరాపు చంద్రయ్య, తాడికొండ కాశినాథ్, లక్ష్మి నారాయణయ, సాయిరాజ్, అభి జై భవాని యూత్ గౌరవ అధ్యక్షులు ఆకుల శివకుమార్ అధ్యక్షులు కోవూరి శంకర్ గౌడ్, కార్యదర్శి కళ్లెం సంగమేశ్వర్ రెడ్డి పూజారి సర్వోత్తమ శర్మ కార్యకర్తలు ప్రవీణ్, ప్రవీణ్ కనక, అనిల్ గౌడ్, ఆకుల వీరేందర్,నాగు, రాచన్న స్వామి, కటకం కిరణ కుమార్, చింటూ స్వామి,ముంగి మల్లేశం, మారేపల్లి శివకుమార్, అవుసలి సుధాకర్, అశోక్ చారీ, ప్రణీత్ తదితరలు పాల్గొన్నారు.





## పండుగకి ఊరు వెళ్తున్నారా.. తస్మాత్ జాగ్రత్త

- దొంగతనాల నివారణకై ప్రజా చైతన్య రథాన్ని ప్రారంభించిన
- నాచారం సీఐ రుద్వీర్ కుమార్, నాచారం ఎస్ఐ అనిల్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** దసరా పండుగకి ఊరు వెళ్లేవారు విలువైన బంగారం, వెండి, ఆభరణాలు, డబ్బులు బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని నాచారం పోలీసులు సూచించారు. పండుగకు ఊరు వెళ్తున్నవేళ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేస్తూ ఏర్పాటు చేసిన ప్రజా చైతన్య రథాన్ని నాచారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రుద్వీర్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రుద్వీర్ కుమార్ మాట్లాడుతూ దసరా పండుగకి సందర్భంగా కాలనీలలో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరు మీదైనా అనుమానం వస్తే వెంటనే 100 నెంబర్ గాని, పోలీస్ స్టేషన్‌కి గాని సమాచారం అందించాలన్నారు.

## ఝాన్సీ రెడ్డికి కవి నాల్లం శ్రీనివాస్ పరామర్శ

**తొ(రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 7:** ఇటీవల తోర్రూరు పట్టణ కేంద్రంలోని కాసం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ప్రమాదవశాత్తు స్టేజి కూలి గాయాల పాలై హైదరాబాదులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని కలిసి సోమవారం మహానగరంలో న్యూస్ రిపోర్టర్ కవి నాల్లం శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు, ఆపదలో ఆదుకునే వారి మంచితనమే వారికి పెను ప్రమాదం నుండి తప్పించాయని అన్నారు.

## జిఓ 317 బాధితుల సమస్యలు పరిష్కరించాలి: టిపిటియఫ్

**తొ(రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 07 :** గత రాష్ట్ర ప్రభుత్వ ఏక పక్ష విధానాలు అములులే భాగంగా స్దానికతను లేకుండా చేసిన జిఓ 317 బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ దంతాలపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రవీందర్,సిహెస్. సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్దానికత కోసం కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో స్దానికత లేకుండా చేసిన పాలకులకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రేసు పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో లో 317 జి.ఓ. బాధితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. ఎన్నికల హామీ మేరకు డి.యస్. సి. 2024 ఉపాధ్యాయ నియమకాల కంటే ముందుగా 317 జి. ఓ. బాధితులందరికీ స్దానికత మరియు స్పౌజ్ ఆధారంగా జిల్లాలకు కేటాయింపులు చేసి వారికి న్యాయం చేయాలని వారా ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని కోరారు. గిరిజన సంక్షేమ శాఖ మరియు వివిధ గురుకులాల్లో 317 జి.ఓ. అమలు వలన నష్టపోయిన ఉపాధ్యాయులకు కూడా న్యాయం చేయాలని వారా ప్రకటన తెలిపారు.